ఆర్.కె. ప్రదర్శనముల

శ్రీకృష్ణసత్య

దర్శకత్వం: కె.వి.రెడ్డి

నిర్మాత: త్రివిక్రమరావు



1971

శ్రీకృష్ణ-సత్య

కథాసంగ్రహము

యుగయుగాలుగా యువతీయువకులందరికీ ఆదర్శమైన కథ, సత్యా-కృష్ణుల ప్రణయ గాథ. ఇంత ప్రసిద్ధముగా వెలసి, చిరస్మరణీయమై, మధుర భావ యుక్తమై రసమయముగా తన చేలాంచలముననో, కనుసన్నలతోనో, క్రీగంటి చూపులతోనో దాసానుదాసుడైన కృష్ణ పరమాత్ముని తన దాసునిగా చేసుకొన్న ఆ సత్యభామ చరిత్ర ఎట్టిది? అదే యీ శ్రీకృష్ణ-సత్య చిత్రానికి కథావస్తువు.

శివధనుర్భంగ సమయమున శ్రీరామచంద్రుని వీక్షించిన నాగకన్య చంద్రసేన ఆ స్వామికే తన మనసు నర్పించుకొన్నది. ఆత్మార్పణ చేసుకొన్నది. ఆ రామభద్రుని పతిగా చేసుకొననిదే తన జీవితము వ్యర్థమని భావించినది. ఆ రాముని ఊహించుకునే ఎన్నో సుఖస్వప్నములు కన్నది—కాని విధిలిఖితమెదురైన, ఆశలు ఫలించవుగదా? తన సౌందర్యమే తనకు శత్రువై, కడకు పాతాళ లంకేశ్వరుడైన మహిరావణుని మోహమునకు గురియై ఆతనికి బందీయైనది.

సీతాదేవిని చెరబట్టిన పాపమునకు ఫలితముగా తన సర్వస్వమును కోల్పోయి, రావణేశ్వరుడు, దిక్కుచెడి, గతిమాలినవాడై "సోదరా! మహిరావణా" అని ఎలుగెత్తి వాపోయినాడు. ఆ ఆక్రందన వినివచ్చిన మహిరావణునికి లంకానగర రక్షణ బాధ్యత నప్పగించినాడు—సూర్యోదయాత్పూర్వమే రామలక్ష్మణులను కొనితెచ్చి కాళికి బలి యిస్తానని ప్రతిజ్ఞ చేసినాడు మహిరావణుడు—ఈ వార్త విన్న ఆంజనేయుడు రామలక్ష్మణులకు రక్షణగా తోక కోటను నిర్మించి సర్వ రక్షణ భారమును తానే వహించినాడు—అయిననూ మహిరావణుడు తన శాంబరీ విద్యా ప్రభావమున మాయా విభీషణ రూపమును దాల్చి రామలక్ష్మణులను ప్రతిమలు గావించి పాతాళలంకకు గొనిపోయినాడు—ఈ మోసము తెలుసుకున్న ఆంజనేయుడు, శోకదావానలదగ్ధుడై రోషముతో కుప్పించి ప్రళయకాల రుద్రుడై విజృంభించినాడు. మహిరావణుని సంహరించు యత్నములో విఫలుడై—నారద ప్రేరితుడై మహిరావణుని జీవ రహస్యమును తెలుసుకుని తనకు చెప్పవలసినదిగా మహాభక్తురాలైన చంద్రసేనను కోరినాడు. కాని తన జీవిత నిరీక్షణ ఎవరి దర్శనము కోరియో, అట్టి శ్రీరామచంద్రుని, మహిరావణ సంహారానంతరము తన మందిరమునకు కొనితెచ్చి స్వామికి ఏకాంతసేవ జేయు భాగ్యమును తనకు కలుగజేయవలెనని మహిరావణుని జీవరహస్యమును తెలిపి నందుకు ప్రతిఫలముగ కోరినది. "నీ స్వామి; నా స్వామి కావలెను" అన్న భావ గర్భితమైన ఆమె కోర్కెను అమాయకుడైన ఆంజనేయుడు అర్థం చేసుకొన లేకపోయినాడు—మహిరావణ సంహారానంతరము శ్రీరామచంద్రుని మూలమున ఆమె కోరికయొక్క అనర్థమును గ్రహించి భీతుడైన ఆంజనేయుడు స్వామి

అవతారధర్మ రక్షణార్థమై తానే స్వయముగ చంద్రసేన మందిరమున తల్పము నందు ప్రవేశించి స్వామి ఆసీనుడగు వేళకు తల్పము విరిగిపడునట్లు చేసినాడు. ఈ విధముగా వంచితురాలైన చంద్రసేన నిస్పృహాయతకు, నిశ్చల పరిపూర్ణ భక్తిప్రవృత్తికి ముగ్ధుడైన ఆ భక్తవరదుడు శ్రీరామచంద్రుడు చంద్రసేనకు శ్రీ మహావిష్ణు సాక్షాత్కారము నొసంగి, ద్వాపరయుగమున తాను శ్రీ కృష్ణావతారమును ధరించినపుడు చంద్రసేన సత్యభామగా జన్మించి తనకిష్టసఖియై తన ప్రణయ ఫలమనుభవించునటుల వరమొసంగినాడు. ఆ వరప్రభావమే పరిపూర్ణత చెందిన శ్రీకృష్ణ—సత్యల ప్రణయ స్వరూపము.

అది ద్వాపరయుగము—లోకకంటకులైన కంస, జరాసంధ, దంతవక్త్ర, శిశుపాలాది దుష్టసంహారానంతరము—చల్లని యమునా స్రవంతీ వీచికలలో—శ్రీకృష్ణపరమాత్మని మధురమోహన మురళీగాన నినాదములో పరవశించి రవళించుచున్నది గోకులము. అందు శమంతకమణికి అధినాయకుడైన సత్రాజిత్తు మందిరమున సకలసౌభాగ్య సుఖసంపదలలో తేలియాడుచూ ప్రవర్ధమాన అగుచున్నది అతని ఏకైక ప్రియపుత్రికగా జన్మించిన సౌందర్యరాశి సత్యభామ! పరమాత్మప్రేరితమున తన పూర్వ జన్మ జ్ఞానోపదేశితయై కృష్ణ ప్రియగా మారినది. శమంతకమణి శంక తొలగిన తర్వాత—పశ్చాత్తప్తుడైన సత్రాజిత్తు తన గారాలపట్టి సత్యభామామణిని శ్రీకృష్ణ పరమాత్మకు కానుకగా సమర్పించినాడు.

ఎంతగానో ప్రేమించి—ఎంతగానో అపేక్షించి ప్రాణనాథునిగా బడసిన శ్రీకృష్ణపరమాత్మ, పరిష్వంగ కేళీవిలాసాలలో సొక్కి సోలిపోవలెనని సత్య ఆశించినది. ఈ మధుర భావనకు అడ్డుగా ఎందరో భక్తులు—ఇంకెందరో సపత్నులు! భరించలేకపోయినది. నారద ప్రేరితయై భర్తృదాన వ్రతమాచరించ సాహసించినది. తుదకు ఆ వ్రత పరమార్థము తనకేకాక లోకమంతటికీ కనువిప్పు కాగా శాశ్వత ప్రసిద్ధి గాంచినది. సత్యస్వరూపుడైన పరమాత్మ భక్తిభావనా దాసుడుగాని; సౌందర్య, ధన, ప్రలోభాలకు కింకరుడు కాడని శ్రీకృష్ణ తులాభారము నిరూపించినది.

తదుపరి పాండవుల పనుపున శ్రీకృష్ణపరమాత్మ కురుసభలో రాయబారము నడిపిననూ, విధిప్రేరితమున అది విఫలమైనది.

దుష్టశిక్షణ సాధురక్షణలతో ధర్మసంస్థాపనకై అవతరించిన శ్రీకృష్ణ పరమాత్మ, కురుక్షేత్ర సంగ్రామమున వ్యామోహితుడై కర్తవ్యతామూఢుడైన పార్థునికి తన దివ్యవిరాట్ స్వరూప సందర్శనమొసంగి గీతా ప్రబోధనతో నిత్య, సత్య—జ్ఞాన ధర్మోపదేశము చేసి కృతార్థుని చేసెను.

శుభం

శ్రీకృష్ణ-సత్య

పాటలు, పద్యములు

1

మహిరావణుని పద్యం

రచన:
పింగళి నాగేంద్రరావు

పాడినవారు:
మాధవపెద్ది సత్యం

మ॥ ధరణీ గర్భము దద్దరిల్లగ సముద్రశ్రేణిఘోషిల్లగా
అరరే యీ మహిరావణుండు దెసలల్లాడంగ జృంభించి
దుర్భరమారీతి ప్రతిజ్ఞచేసె—అలలాలల్లల్ల నామాయచే
నరులన్ కాళికి నేడసేతుబలి ఆనందింప మారాక్షసుల్॥

2

రామ భజన (ఆంజనేయుడు-వానరులు) పాట

రచన:
పింగళి నాగేంద్రరావు

పాడినవారు:
జేసుదాసు & బృందము

శ్రీరామ—జయరామ—జయజయరామా—రఘురామా॥
ఒక మాట, ఒక బాణం, ఒక పత్ని—నీ వ్రతము
ఈ యుగధర్మము నిలువగ వచ్చిన—జగదభిరామ—రామా (శ్రీ)
దండి రాక్షసుల దండన కాయ—కోదండ ధరుడవు ప్రభు రామా।
కలుష చిత్తులను ఖండించుటకై—అవతరించితివి రామా (శ్రీ)
శరణము కోరిన శత్రువునైన—కరుణింతువయా రామా
అరిభంజనుడవు—జనరంజనుడవు—వరగుణధామ రామా (శ్రీ)
అయోధ్య రామా—అనంత రామా—రఘువంశాంబుధి సోమా।
పరంధామ హే పరాత్పరా హే సురమునిసన్నుత రామా (శ్రీ)

3

చంద్రసేన పాట

రచన :
పింగళి నాగేంద్రరావు

పాడినవారు :
జానకి

ఆహా! నా స్వామి కరుణించెనే
నేడే నా నోము ఫలియించెనే॥

భావనలన్నీ—పూవులు కాగా
నా రాము పాదాల—పూజించేనా!
విలసిత రాగమే—వింజామరగా!
వీచి నా స్వామి నలరించేనా (ఆహా)

హృదయము విరిసి కమలముకాగా
నా దేవదేవునికి అర్పించేనా!
ప్రాణములైదు—మాలలుకాగా
ప్రభుని కంఠమున వైచేనా (ఆహా)

4

నేపథ్య-శ్లోకం

పాడినవారు :
జేసుదాసు

కస్తూరీ తిలకం లలాటఫలకే
వక్షస్థలే కౌస్తుభం—నాసాగ్రే నవమౌక్తికం
కరతలే వేణుం—కరే కంకణం!
సర్వాంగే హరిచందనం చకలయున్
కంఠేచ ముక్తావళిం!
గోపస్త్రీ పరివేష్టితో విజయతే
గోపాల చూడామణీ!

5

చంద్రసేన పాట

రచన: పింగళి నాగేంద్రరావు　　　　పాడినవారు: జానకి

చంద్ర: కలగంటి కలగంటినే!
ఓ చెలియా—ఓ మగువా—ఓ లలనా!
కలగాని కలగంటినే　　　　(కలగంటి)
కలలోని చోద్యములు—ఏమని తెలుపుదునే
తెలుపబలు సిగ్గాయెనే
ఓ చెలియా—ఓ మగువా—ఓ లలనా!
తలపమ్మై పులకించెనే　　　　(కలగంటి)
అందాల శ్రీ కృష్ణుడు—విందుగా ననుచేరి
సుందరి లేలెమ్మని

నళిని: ఆ...అయ్యో! అంత పనే!

చంద్ర: సుందరి లేలెమ్మని—సందిట పొదవి నటుల　　　　(కలగంటి)
మున్నెరుగని సుఖలీలల—చెక్కిలి

నళిని: ఊహూ...సరి సరి!

చంద్ర: చెక్కిలి నొక్కుచు—చిన్నారి కోకొమ్మని చిఱుముద్దలు
అబ్బ—అయ్యో! చిఱుముద్దలు వేసినటుల　　　　(కలగంటి)
గోముగా నను చూసి—మోము మోమున చేర్చి
భామరో రారమ్మని—అవ్వ!
భామరో రారమ్మని ఏమేమో చేసినటుల　　　　(కలగంటి)

6

జాంబవంతుని శ్లోకం

పాడినవారు: జేసుదాసు

శ్రీ రాఘవం దశరథాత్మజమప్రమేయం
సీతాపతిం—రఘు కులాన్వయ రత్నదీపం
ఆజానుబాహు మరవింద దళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి॥

7

శ్రీకృష్ణుడు-సత్య-జాంబవతి పాట

రచన : పాడినవారు :
డా॥ సి. నారాయణరెడ్డి ఘంటసాల & జానకి

సత్య : ప్రియా ప్రియా మధురం
పిల్లనగ్రోవీ—పిల్లవాయువు—బలేబలే మధురం
అంతకుమించి ప్రియునికౌగలి ఎంతో ఎంతో మధురం

కృష్ణ : ఇన్నీవున్నా సరసిజలోచన సరసనవుంటేనె మధురం
మనసిచ్చిన ఆ అలివేణి అధరం—మరీ మరీ మధురం
(ప్రియా)

సత్య : ఏనాటి నా పూజాఫలమో—ఏ జన్మలో పొందినవరమో
అందరు కోరే శ్యామసుందరుడే నా పొందుకోరుట మధురం

కృష్ణ : సత్యా కృష్ణుల సరసజీవనం—నిత్యం—నిత్యం—మధురం
ప్రతినిత్యం అతి మధురం (ప్రియా)

సత్య : సవతులెందరున్నా కృష్ణయ్యా—సత్యను వలచుట మధురం
భక్తికి రక్తికి లొంగని స్వామిని కొంగున ముడుచుట మధురం
నా కడకొంగున ముడుచుట మధురం ॥

కృష్ణ : ఈ భామామణి—ఏమి పలికినా ఔననుటే మధురం
ఈ చెలిపలుకుల పర్యవసానం ఇంకా ఇంకా మధురం
(ప్రియా)

ననుదైవముగా నమ్మినదానవు—కడకొంగున
ననుముడువనిదానవు
చల్లని ఓ సతి! జాంబవతీ! నీ సాహచర్యమే మధురం

జాంబ : ప్రాణనాథ! నీ పాదసేవలో పరవశించుటే మధురం
తరియించుటే మధురాతి మధురం

8

సత్య-జోల పాట

రచన :
సముద్రాల రామానుజం

పాడినవారు :
జానకి

జో అచ్యుతానంద జోజో ముకుందా!
లాలి పరమానంద లాలి గోవిందా (జోజో)
వాడ వాడల తిరిగి అలసినావేమో
వేడికౌగిళ్ళలో వాడినావేమో
భక్తుల ఆర్తివిని బెంగపడినావేమో
నా ముద్దు లాలనలలో నిదురపో స్వామీ (జోజో)

9

నారదుని పాట-అష్టపది

పాడినవారు :
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

చందన చర్చిత నీలకళేబర పీతవసన వనమాలీ॥
కేళిచలన్ మణికుండల మండిత గండయుగస్మితశాలీ!
హరిరిహముగ్ధవధూనికరే—విలాసినివిలసితకేళిపరే! హరే (చందన)

10

శ్రీకృష్ణుని పద్యం

రచన :
సముద్రాల రామానుజం

పాడినవారు :
ఘంటసాల

క॥ మెట్టిన దినమిా సత్యకు
పుట్టిన దినమిా విదర్భపుత్రికి మరి ఈ
పట్టున నేనెటు పోవలె (ఇటా! అటా!)
దిట్టముగా తెలుపుమయ్యా—దేవమునీంద్రా!

11

నారదుని పద్యం

రచన: సముద్రాల రామానుజం
పాడినవారు: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

గీ॥ మంచిదినమెంచి భక్తితో మనసునించి
పరమశ్రోత్రియు డౌ విప్రవరుని ఎంచి
క్రమము తప్పక వ్రతవిధానము ముగించి
మగని దానము సేయవే మాన్యచరిత!

12

సత్యభామ పాట

రచన: సముద్రాల రామానుజం
పాడినవారు: జానకి

మాట మీరగలడా
నే గీచిన గీటు దాటగలడా! సత్యాపతి (మాట)
పతి వలపంతా నావంతేనని
సవతుల వంతు రవంతలేదని
రాగ సరాగ వైభోగ లీలల
సరసకేళి తేల్చే సాత్రాజితి (మాట)
నారీ లోకము ఔరాయనగా
నా సవతులు గని తలలు వంచగా
వ్రతము నెరపుదాన—ఆ మీదట (మాట)

13

శ్రీకృష్ణుడు-సత్య పాట

రచన: పింగళి నాగేంద్రరావు
పాడినవారు: ఘంటసాల & జానకి

కృష్ణ: అలుక మానవే చిలుకల కొలికిరో
తలుపు తీయవే ప్రాణ సఖీ!
తలుపు తీయవే ప్రాణ సఖీ॥

సత్య: దారి తప్పి యిటు చేరితివా—నీ
దారి చూచుకోవోయీ—నాదరికి రాకు రాకోయీ॥

కృష్ణ: కూరిమి కలిగిన తరుణివి నీవని
తరుణము నెరిగియే చేరితినే—నీ
నెరినెరి వలపునే కోరితినే—నీ నెరినెరి వలపునే వేడితినే
(అలుక)

సత్య: కల్లమాటలు—చిలిపి నటనలు చెల్లబోవు పోవోయీ—నీ
చలువ చాలుచాలోయీ—నీ చలువచాలు పోవోయీ!

కృష్ణ: కల్లకాదులే—కలికిమిన్నవని—తలమునకలుగా వలచితినే—నీ
జిలిబిలి చెలిమిని కోలిచితినే (అలుక)

సత్య: చేసినబాసలు చెల్లించని బలీ మోసగాడవీవోయీ
ఇక ఆశలేదు లేదోయీ—ఇక ఆశలేదు పోవోయీ

కృష్ణ: దాసుని నేరము దండముతోసరి—బుసలుమాని ఓవగలాడీ
నాసరసకురావేసరసాంగీ—నా సరసకురావే లలితాంగి (అలుక)

14

సత్యభామ పద్యం

రచన: సముద్రాల రామానుజం పాడినవారు: జానకి

శా॥ చేతన్ చేయిడి బాసచేసితివి ఇస్సీ ఎన్నియో సార్లికన్
నీతో నెయ్యము నీటిమూటలిటనేనేమైన నీకేమి—నీ
చేతోమోదము రుక్మిణీ సతికడన్ సేవింపుమాదేవినే పో
రాతాకన్ నను చేరరాకుమిక పోరా ధూర్త గోపాలకా॥

15

శ్రీకృష్ణుని పద్యం

రచన: సముద్రాల రామానుజం పాడినవారు: ఘంటసాల

సీ॥ నుదుట కస్తురిరేఖ నునుశోభలేలని
తిరునామమే తీర్చి దిద్దమనునో
మునిదాసునకు పట్టుపుట్టంబు లేలని
కాషాయ వస్త్రమే కట్టుమనునో

సఖులతో ఉల్లాస సరసోక్తులేలని
శ్రీహరి స్మరణమే సేయుమనునో
మోహమ్ములూరించు మురళి నీ కేలని
మునిదండమే కేల పూనుమనునో
గీ॥ కందమూలాల భుజయించి కటికనేల
పైన శయునించుమనునో ఆ మౌనివర్యు
డేమి సేయుమనునో—తుదకేమి యగునో
దానమీయ తెగించితే—తరళ నయన॥

16

నారదుని పద్యం

రచన : సముద్రాల రామానుజం

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఉ॥ ఎంత తపంబు చేసితినో ఎన్ని భవంబుల పూర్వపుణ్యమీ
వంతున పండెనో విబుధవందిత పాదసరోజుడార్య వే
దాంతుడు ఆదిదేవుడు అనంతుడమానసగోచరుండు శ్రీ
కాంతుడు దాసుడై దొరికెగా వ్రతదాన నెపాన నేటికిన్॥

17

నారదుని పాట

బలే వింత వింత బేరము—ఈ
తరుణము దాటినన్ దొరుకదు—త్వరితముగా రండు రండు (బలే)
ధన ధనేతరములకైన—అలవిగాని బేరము
వనజాసన వాసవాది సురలకందని బేరము
చిత్తశుద్ధి కలవారికె సిద్ధించెడి బేరము
ఫలాపేక్షరహితము—పరమార్థమైనదీ బేరము (బలే)
ఓ యాదవులార రండు చూచుచు నిలుచుందురేల
యదునాథుని మా స్వామిని కొనుడీ త్వరపడుడీ!
కనులముందు బేరము కైవల్యమునకు మార్గము
ఈ తరుణము చేజారిన మరి రాదు—రాదు—రాదు (బలే)

18

వసంతుడు-యాదవులు [పాట]

రచన : సముద్రాల రామానుజం

పాడినవారు : పిఠాపురం & బృందం

కొట్టూ్టా కొట్టూ్టా కొట్టండిరా!
కాళ్ళిరగ—బుఱ్ఱపగల—పళ్ళూడ—పీలకజార (కొట్టు)
నారదుండంట—ఆడబ్బసొమ్మంట
నడీదిలోన బెట్టి మా సామి నమ్మునంట (కొట్టు)
చాటు బేరాలు చేసి ఆడదాన్ని మాయజేసి
మాకిట్టమ్మను ఎలగట్టి కులంపరువు తీత్తడంట (కొట్టు)

19

రుక్మిణి పద్యం

గీ॥ భక్తవరదుడవై నీవు వరలుదేని
నిశ్చలధ్యానమగ్నవై నిన్నెనుదిని
నిరతమును భక్తి కొలుచుట నిజమయేని
తులసియే నీకు సరితూగ గలుగుగాక॥

20

సత్యభామ పాట

రచన : డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు : జానకి

గోపీ మునిజన హృదయ విహారీ
గోవర్ధన గిరిధారి—హరే! గోవర్ధన గిరిధారీ॥
సర్వవేదముల సారము నీవే—జపతపమ్ముల రూపము నీవే।
పరమ పదమునకు మార్గమునీవే
భవబంధముక్తికి మూలమునీవే (గోవర్ధన)
ఏనాడు ధర్మము గతితప్పునో—ఆనాడే నీవవతరింతువు
దుష్టశిక్షణ—శిష్టరక్షణ—పరమావధియైన పరమాత్మా
(గోవర్ధన)

21

శ్రీకృష్ణుని పద్యం

పాడినవారు : **ఘంటసాల**

క॥ తమ్ముని కొడుకులు సగపా
లిమ్మని రటులిష్టపడవ యేనియునైదూ
ళ్ళిమ్మని రైదుగురకు—ధ
ర్మమ్ముగ నీతోచినట్లు మనుపుము వారిన్

22

శ్రీకృష్ణుని పద్యం

పాడినవారు : **ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం**

చ॥ పతితులుగారు నీయెడల భక్తులు శుంఠలుగారు విద్యలన్
చతురులు—మంచివారు నృప సంతతికిన్ తలలోని నాల్కలు
చ్యుతునకు గూర్చువారు రణశూరులు పాండవులట్టివార లీ
గతి అతి దీనులై యడుగగానిక నేటికి సంశయింపగన్

23

దుర్యోధనుని పద్యం

పాడినవారు : **మాధవపెద్ది సత్యం**

క॥ ఐదూళ్ళిచ్చిన చాలును
లేదేనని నేత నిజము లెండనుచున్—దా
యాదులు కబురంపిన నే
నీ దలచుట వారికోడు టేయుగుగాదే॥

24

దుర్యోధనుని పద్యం

పాడినవారు : **మాధవపెద్ది సత్యం**

చ॥ సమరముచేయరే బలము చాలిన నల్వురు చూచుచుండ—పెం
డ్లము పెరవారిచే కటకటంబడ చూచుచు నూరకుందురే
మమతయు గొంకు మానమవమానము సిగ్గునులేనివారి—వె
య్యము తగునయ్య భూమిపతులందరు నవ్వరటయ్య చేసినన్॥

25

దుర్యోధనుని పద్యం

పాడినవారు : **మాధవపెద్ది సత్యం**

శా॥ రాధేయుండును నేను తమ్ములును సంగ్రామంబులో నిల్వ—నా
కాధీశుండరుదెంచుగాకెదుర శక్యంబే వృథాభ్రాంతిగా
నీ ధర్మంబని కాన కేగుదురె పంచ్రెండేండ్లు తేజోబల
ప్రాధాన్యంబుగలట్టి రాచ కొడుకుల్ పౌరవ్యవంశాగ్రణీ ॥

26

దుర్యోధనుని పద్యం

పాడినవారు : **మాధవపెద్ది సత్యం**

గీ॥ పగఱగెలిచితినేని యీ జగతినేలు
కొనెద ననుజన్ములును కొడుకులును గొలువ
శత్రువులు గెల్చిరేనియు సపరివార
మనుభవించెద నాక లోకానుభవము

27

భీష్ముని పద్యం

పాడినవారు : **జేసుదాసు**

ఉ॥ కవ్వడితోడి పోరితము కర్ణున కిష్టము; వానిచేత నా
కవ్వడి నొవ్వజేసి రణకార్యము దీర్చుట నీ మనోరథం
బివ్విధమున్ ఫలించుగద ఇర్వురి కోరిక లెల్ల రాజులున్
జివ్వకు బాసి సంతసముచే మనజూచెదరాలుబిడ్డలున్ ॥

28

దుర్యోధనుని పద్యం

పాడినవారు : **మాధవపెద్ది సత్యం**

గీ॥ అయిదుగురు మాకు శత్రువులంతెగాక
క్రీడియొక్కడొనర్చిన కీడుగలదె
బ్రతికియుండిన నేవురు బ్రతుకవలయు
చచ్చిరేనియు నేవురు చావవలయు ॥

29

కర్ణుని పద్యం

పాడినవారు : కొండలరావు

మ॥ అనికిన్ దోడ్పడు మంచు పారునొకనిన్ ప్రార్థింపగావచ్చునే
కనకక్ష్మాధరధీర! దానిమువు సంగ్రామాంగణంబందు—నీ
యనుగున్ కర్ణుడు చచ్చెనే ఇటుల దైన్యంబంద నీకేల యా
వెనుకన్ దైన్యముజెందె దోరిపులతో పెంపేదిసంధింతువో!॥

30

శ్రీకృష్ణుని పద్యం

పాడినవారు : ఘంటసాల

శా॥ సేవాధర్మము సూతధర్మమును రాశీభూతమై యొప్ప—వా
చావాత్సల్యము చూపె కర్ణుడిటు—మాత్సర్యంబు మీకేల—రా
జేవేళన్ మిము కోరునో అనికి నాడే పాండు పోరాడ లే
దావర్జింపుడు కర్ణుచావువరకో ఆద్యంతమో యుద్ధమున్॥

31

అశ్వత్థాముని పద్యం

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

శా॥ మీరంబోకుము పొల్లుమాటల నికిన్ మీ రాజు రండంచు—మ
మ్మారాధించిననాడె వచ్చెదముంలే రా తండ్రి రావయ్య మా
మా రా పోదము పోరికై ఎవరినీక్ష్మాపాలు డాశించెనో
వారే గెల్తురు నారి వారల బలావష్టంభముల్ చూచెదన్॥

32

శ్రీకృష్ణుని పద్యం

పాడినవారు : ఘంటసాల

ఉ చెల్లియొ చెల్లకో తమకు చేసిన ఎగ్గులు సైచి రందరున్
తొల్లి గతించె నేడు ననుదూతగ బంపిరి సంధిసేయ నీ
పిల్లలు పాపలున్ ప్రజలు పెంపువహింపగ సంధిచేసెదో
యెల్లిరణంబు గూర్చెదవొ యేర్పడ చెప్పుము కౌరవేశ్వరా ॥

33

శ్రీకృష్ణుని పద్యం

పాడినవారు : ఘంటసాల

చ॥ అలుగుటయే ఎరుంగని మహామహితాత్ముడజాత శత్రుడే
అలిగిననాడు సాగరములన్నియు నేకముగాకపోవు క
ర్ణులు పదివేవురైననని వొత్తురు చత్తురు రాజరాజ—నా
పలుకులు విశ్వసింపుము విపన్నులలోకులగావు మెల్లరన్ ॥

34

శ్రీకృష్ణుని పద్యం

పాడినవారు : ఘంటసాల

శా॥ జెండాపై కపిరాజు ముందు సితవాజిశ్రేణియున్‌గూర్చి నే
దండంబుంగొని తోలుస్యందనము మీదన్ నారి సారించుచున్
గాండీవంబు ధరించి ఫల్గుణుడు మూకన్ చెండుచున్నప్పుడొ
క్కండున్ నీ మొర ఆలకింపడు కురుక్ష్మానాథ సంధింపగన్ ॥

35

శ్రీకృష్ణుని పద్యం

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

శా॥ సంతోషంబున సంధి చేయుదురె వస్త్రం బూడ్చుచో ద్రౌపదీ
కాంతన్ జూచిననాడు చేసిన ప్రతిజ్ఞల్ దీర్ప భీముండు నీ
పొంతన్ నీ సహజన్ము రొమ్ము రుధిరమ్మున్ ద్రావు నాడైన ని
శ్చింతన్ తద్గదయున్ త్వదూరు యుగమున్ ఛేదించు
నాడేనియున్ ॥

36

శ్రీకృష్ణుని పద్యం

పాడినవారు : ఘంటసాల

ఉ॥ ఒక్కనిజేసి నన్నిచట నుక్కడగింప దలంచినావె—నే
నెక్కడబోగలాడ నికనిక్కడ చిక్కితి పక్కకైపడిన్
దక్కితి నీకు పట్టుమొగిదక్కకు మిట్టిటుచేరరమ్ము—బల్
చక్కని యూహపుట్టె ననుజన్ములతో నరుదెమ్ము పార్థివా॥

37

అర్జునుని పద్యం

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఉ॥ తాతల మామలన్ సుతుల దండ్రులదమ్ముల నన్నలన్ గురు
వ్రాతము శిష్యకోటి సఖివర్గము దుష్టజనాను రూపదు
ర్నీతివధించియే బడయునెత్తుట దోగిన రాజ్యభోగముల్
ప్రీతియొనర్చునే యశము పెర్లొడగూర్చునె పెంపొనర్చునే

38

శ్రీకృష్ణ గీతోపదేశం శ్లోకములు

కాలో ఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్సమాహర్తు మిహప్రవృత్తః
ఋతేఽపిత్వాం నభవిష్యంతిసర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషుయోధాః

39

తస్మాత్త్వ ముత్తిష్ఠ యశోలభస్వ
జిత్వా శత్రూ న్భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్
మయ్మై వైతే నిహతాః పూర్వమేవ
నిమిత్త మాత్రంభవ సవ్యసాచిన్

40

సర్వధర్మా న్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః

వడపళని ప్రెస్, మద్రాసు-26.

సాంకేతికవర్గం :

దర్శకత్వం : శ్రీ కె. వి. రెడ్డి,
బి.యస్‌సి. (ఆనర్సు)

ఛాయాగ్రహణం : శ్రీ మార్కస్ బార్ట్లె

రచన : శ్రీ పింగళి నాగేంద్రరావు

సంగీతం : శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు

నృత్యం : శ్రీ వెంపటి సత్యం

కళ : శ్రీ గోఖలే

కూర్పు : శ్రీ జి. డి. జోషి

వేషధారణ : శ్రీ పీతాంబరం

అలంకరణ : శ్రీ మోకా రామారావు

స్టిల్సు : శ్రీ నగరాజారావు

శబ్దగ్రహణం : శ్రీ వి. శివరాం., బి.ఏ; బి.ఎస్‌సి.


నిర్మాణ నిర్వహణ: శ్రీ యం. జనార్దనరావు,
యి.సి.హెచ్. సూర్యనారాయణమూర్తి


స్టూడియో : వాహిని

ప్రాసెసింగ్ : జెమిని కలర్ లాబరేటరి, మద్రాసు

నిర్మాత :

త్రివిక్రమరావు







ఆర్.కె. బ్రదర్సు వారి

శ్రీకృష్ణ సత్య

దర్శకత్వం: కె. వి రెడ్డి

నిర్మాత: త్రివిక్రమరావు



సాంకేతికవర్గం :

దర్శకత్వం : శ్రీ కె. వి. రెడ్డి,
బి.యస్‌సి. (ఆనర్సు)

ఛాయాగ్రహణం : శ్రీ మార్కస్ బార్‌ట్లె

రచన : శ్రీ పింగళి నాగేంద్రరావు

సంగీతం : శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు

నృత్యం : శ్రీ వెంపటి సత్యం

కళ : శ్రీ గోఖలే

కూర్పు : శ్రీ జి. డి. జోషి

వేషధారణ : శ్రీ పీతాంబరం

అలంకరణ : శ్రీ మోకా రామారావు

స్టిల్సు : శ్రీ నగరాజారావు

శబ్దగ్రహణం : శ్రీ వి. శివరాం., బి.ఏ; బి.ఎస్‌సి.

నిర్మాణ నిర్వహణ: శ్రీ యం. జనార్ధనరావు,
యి.సి.హెచ్. సూర్యనారాయణమూర్తి

స్టూడియో : వాహిని

ప్రాసెసింగ్ : జెమిని కలర్ లాబరేటరి, మద్రాసు

నిర్మాత :

త్రివిక్రమరావు

నటీనటవర్గం :

శ్రీ యన్. టి. రామారావు

శ్రీ యస్. వి. రంగారావు

శ్రీ టి. యల్. కాంతారావు

శ్రీ పద్మనాభం

శ్రీ నాగయ్య, శ్రీ రాజనాల

శ్రీ దూళిపాళ, శ్రీ మిక్కిలినేని

శ్రీ ప్రభాకరరెడ్డి, శ్రీ రమణారెడ్డి

శ్రీ అల్లా జనార్ధనరావు వగైరా...

కుమారి జయలలిత

శ్రీమతి దేవిక

శ్రీమతి ఋష్యేంద్రమణి

శ్రీమతి వరలక్ష్మి

కుమారి సంధ్యారాణి

వగైరా...

నటీనటవర్గం :

శ్రీ యన్. టి. రామారావు

శ్రీ యస్. వి. రంగారావు

శ్రీ టి. యల్. కాంతారావు

శ్రీ పద్మనాభం

శ్రీ నాగయ్య, శ్రీ రాజనాల

శ్రీ దూళిపాళ, శ్రీ మిక్కిలినేని

శ్రీ ప్రభాకరరెడ్డి, శ్రీ రమణారెడ్డి

శ్రీ అర్జా జనార్ధనరావు వగైరా...

కుమారి జయలలిత

శ్రీమతి దేవిక

శ్రీమతి ఋష్యేంద్రమణి

శ్రీమతి వరలక్ష్మి

కుమారి సంధ్యారాణి

వగైరా...

శ్రీకృష్ణ-సత్య

కథాసంగ్రహము

యుగయుగాలుగా యువతీయువకులందరికీ ఆదర్శమైన కథ, సత్యా-కృష్ణుల ప్రణయ గాథ. ఇంత ప్రసిద్ధముగా వెలసి, చిరస్మరణీయమై, మధుర భావ యుక్తమై రసమయంగా తన చేలాంచలమునో, కనుసన్నతోనో, క్రీగంటి చూపుతోనో దాసానుదాసుడైన కృష్ణ పరమాత్ముని తన దాసునిగా చేసుకొన్న ఆ సత్యభామ చరిత్ర ఎట్టిది? అదే యీ శ్రీకృష్ణ-సత్య చిత్రానికి కథావస్తువు.

శివధనుర్భంగ సమయమున శ్రీరామచంద్రుని వీక్షించిన నాగకన్య చంద్రసేన ఆ స్వామికే తన మనసు నర్పించుకొన్నది. ఆత్మార్పణ చేసుకొన్నది. ఆ రామభద్రుని పతిగా చేసుకొననిదే తన జీవితము వ్యర్థమని భావించినది. ఆ రాముని ఊహించుకునే ఎన్నో సుఖస్వప్నములు కన్నది—కాని విధిలిఖితమెదురైన, ఆశలు ఫలించవుగదా ? తన సౌందర్యమే తనకు శత్రువై, కడకు పాతాళ లంకేశ్వరుడైన మహిరావణుని మోహమునకు గురియై ఆతనికి బందీయైనది.

సీతాదేవిని చెరబట్టిన పాపమునకు ఫలితముగా తన సర్వస్వమును కోల్పోయి, రావణేశ్వరుడు, దిక్కుచెడి, గతిమాలినవాడై "సోదరా! మహిరావణా" అని ఎలుగెత్తి వాపోయినాడు. ఆ ఆక్రందన వినివచ్చిన మహిరావణునికి లంకానగర రక్షణ బాధ్యత నప్పగించినాడు—సూర్యోదయాత్పూర్వమే రామలక్ష్మణులను కొనితెచ్చి కాళికి బలి యిస్తానని ప్రతిజ్ఞ చేసినాడు మహిరావణుడు—ఈ వార్త విన్న ఆంజనేయుడు రామలక్ష్మణులకు రక్షణగా తోక కోటను నిర్మించి సర్వ రక్షణ భారమును తానే వహించినాడు—అయిననూ మహిరావణుడు తన శాంబరీ విద్యా ప్రభావమున మాయా విభీషణ రూపమును దాల్చి రామలక్ష్మణులను ప్రతిమలు గావించి పాతాళలంకకు గొనిపోయినాడు—ఈ మోసము తెలుసుకున్న ఆంజనేయుడు, శోకదావానలదగ్ధుడై రోషముతో కుప్పించి ప్రళయకాల రుద్రుడై విజృంభించినాడు. మహిరావణుని సంహరించు యత్నములో విఫలుడై—నారద ప్రేరితుడై మహిరావణుని జీవ రహస్యమును తెలుసుకుని తనకు చెప్పవలసినదిగా మహాభక్తురాలైన చంద్రసేనను కోరినాడు. కాని తన జీవిత నిరీక్షణ ఎవరి దర్శనము కోరియో, అట్టి శ్రీరామచంద్రుని, మహిరావణ సంహారానంతరము తన మందిరమునకు కొనితెచ్చి స్వామికి ఏకాంతసేవ జేయు భాగ్యమును తనకు కలుగజేయవలెనని మహిరావణుని జీవరహస్యమును తెలిపినందుకు ప్రతిఫలముగ కోరినది. "నీ స్వామి; నా స్వామి కావలెను" అన్న భావ గర్భితమైన ఆమె కోర్కెను అమాయకుడైన ఆంజనేయుడు అర్థం చేసుకొనలేకపోయినాడు—మహిరావణ సంహారానంతరము శ్రీరామచంద్రుని మూలమున ఆమె కోరికయొక్క అనర్థమును గ్రహించి భీతుడైన ఆంజనేయుడు స్వామి